మాట్లాడుతున్న నామాల సత్యనారాయణ

వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- 26న ఎంపీడీవో కార్యాలయాల ముట్టడి
- 27న కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామాల సత్యనారాయణ

నర్సంపేట, సెప్టెంబర్ 24: గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చేసిన పనుల పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలోని పద్మశాలీ ఫంక్షన్ హాల్‌లో ఆరు మండలాల మాజీ ప్రజాప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మాజీ గౌరవాధ్యక్షుడు నామాల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేస్తే ఇప్పటి వరకు బిల్లులు రాకపోవడంతో బాధిత కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 26న ఎంపీడీవో కార్యాలయాల ఎదుట శాంతియుతంగా ధర్నా నిర్వహించాలని కోరారు. ఈ నెల 27న కలెక్టరేట్ వద్ద ఆందోళనలు చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందించాలని మాజీ ప్రజాప్రతినిధులను కోరారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండలాల మాజీ అధ్యక్షుడు కాస ప్రవీణ్, కుండె మల్లయ్య, కొడారి రవన్న, మాదిసి రవి, తిరుపతిరెడ్డి, రాజారాం, అనుముల కుమారస్వామి, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నీటి ప్రాధాన్యంపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ప్రాణకోటికి జలమే జీవనాధారం

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 24: ప్రాణకోటికి జలమే జీవనాధారమని, నీరు లేనిదే సమస్త జీవులకు మనుగడ లేదని సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్.అనిల్‌కుమార్ అన్నారు. నదుల దినోత్సవం సందర్భంగా పదో బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ రామధురై ఆదేశాల మేరకు మంగళవారం ఎన్‌సీసీ విద్యార్థులు కళాశాలలో నదుల ప్రాధాన్యంపై వివరించారు. కళాశాల ప్రాంగణం నుంచి పోచమ్మమైదాన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, నీటి ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు. ఎన్‌సీసీ ఆఫీసర్ సతీశ్‌కుమార్, డాక్టర్ స్రవంతి, హరిబాబు, ప్రకాశం, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో..

కాశీబుగ్గ: వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని వ్యవసాయ కళాశాలలో వరంగల్ ఎన్‌సీసీ యూనిట్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రపంచ నదుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భావితరాల కోసం నదులను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. సీనియర్ క్యాడెట్ మేఘన, కళాశాల డీన్ బలరాం, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ ఎ.శ్రీజన్ పాల్గొన్నారు.

కొనుగోళ్లలో మార్గదర్శకాలు పాటించాలి

- అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించాలి
- సమస్యల పరిష్కారానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ సత్య శారద


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, సెప్టెంబర్ 24: ఈ ఏడాది సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలను విధిగా పాటించాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణితో కలిసి మంగళవారం కలెక్టర్ సమీక్షించారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి, ఎంతమంది రైతులు ఏ పంటలు వేశారో ముందస్తు నివేదికలు తయారు చేయాలన్నారు. వాటి ఆధారంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. మిల్లర్లతో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసే లారీలను ఆర్టీఏ అధికారులు ధ్రువీకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు, మిల్లర్లకు సమస్య తలెత్తితే వెంటనే అక్కడికక్కడే పరిష్కరించేందుకు గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షలో డీఏవో అనురాధ, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కాటన్ అసోసియేషన్ సభ్యుడు వీరారావు, డీసీవో నీరజ, మార్కెటింగ్ అధికారి సురేఖ, ఉన్నత శ్రేణి అధికారి నిర్మల, మార్క్‌ఫెడ్ మహేశ్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పై విస్తృత ప్రచారం

గిర్మాజీపేట: జిల్లాలో శనివారం నిర్వహించనున్న లోక్ అదాలత్‌పై ప్రజలకు అవగాహన కలిగించేందుకు జిల్లావ్యాప్తంగా లోకల్ చానల్స్‌తోపాటు సినిమా థియేటర్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం రాత్రి స్టేషన్‌రోడ్‌లోని ఎస్2 సినిమా థియేటర్‌లో ప్లే అవుతున్న లోక్ అదాలత్ వీడియోను కలెక్టర్ సత్యశారద జిల్లా జడ్జి గీతాంబ, డీసీపీ రవీందర్‌తో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్, ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

నర్సంపేట రూరల్/ఖిలావరంగల్, సెప్టెంబర్ 24: వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లాలో జరిగింది. నర్సంపేట మండలం మాదన్నపేటకు చెందిన నిమ్మల సుమన్(35)-సంధ్య దంపతులకు ఇద్దరు పిల్లలు. సంధ్య వ్యవసాయ కూలీ పనులు చేస్తున్నది. సుమన్ నర్సంపేటలో వాటర్ సర్వీసింగ్ షాపులో గుమస్తాగా పని చేస్తున్నాడు. కొంతకాలంగా సుమన్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి కూడా గొడవ జరగడంతో సుమన్ మంగళవారం ఉదయం మాదన్నపేట శివారులో క్రిమిసంహారక మందు తాగాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో సుమన్‌ను పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. అలాగే, వరంగల్ ఉర్సులో సుభాష్‌నగర్‌కు చెందిన సింగారపు సంధ్యారాణి(39) భర్తతో విడాకులు తీసుకొని పుట్టింట్లో ఉంటున్నది. మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి తార ఫిర్యాదు మేరకు పోసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చెరువులో పడి ఒకరి మృతి

కరీమాబాద్, సెప్టెంబర్ 24: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరు మృతి చెందిన ఘటన బొల్లికుంటలో జరిగింది. మామునూరు పోలీసుల కథనం ప్రకారం.. సుతారి రమణాచారి(65) బంధువు ఇటీవల మరణించాడు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం తలస్నానం చేసేందుకు బొల్లికుంటలో చెరువులో దిగుతుండగా జారీ పడ్డాడు. వెంటనే అతడికి గుండెపోటు రావడంతో చికిత్స కోసం ఎంజీఎంహెచ్‌కు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మరణించాడు.

62 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నెక్కొండ, సెప్టెంబర్ 24: చంద్రుగొండలోని మల్లికార్జున రైస్‌మిల్లులో టాస్క్‌ఫోర్స్, నెక్కొండ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించి 62 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. చంద్రుగొండకు చెందిన సంగని సూరయ్యతోపాటు రేషన్ బియ్యాన్ని తీసుకొచ్చిన చెన్నారావుపేట మండలం ఆర్‌కేతండాకు చెందిన జాటోత్ యాకూబ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పీఈటీలు

క్రీడలను సమర్థవంతంగా నిర్వహించాలి

వర్ధన్నపేట, సెప్టెంబర్ 24: పాఠశాలల క్రీడోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు సూచించారు. ఎస్‌జీఎఫ్ఐ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న క్రీడోత్సవాల వివరాలను తెలియజేయడంతోపాటు ప్రారంభానికి ఆహ్వానించారు. ఎస్‌జీఎఫ్ఐ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, రఘువీర్, వెంకటేశం, సోమన్న పాల్గొన్నారు.

రంగాయ చెరువులోకి మొసలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 24: రంగాయచెరువులోకి భారీ మొసలి ప్రవేశించింది. 15 రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు చెరువులోకి వరద నీరు భారీగా చేరింది. పది రోజులుగా చెరువు మత్తడి దుంకుతోంది. అయితే, పాకాల చెరువు నుంచి వరదనీరు ద్వారా రంగాయ చెరువులోకి మొసలి ప్రవేశించిందని గోవిందాపూర్ వాసులు అభిప్రాయపడుతున్నారు.


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్

రాంపూర్‌లో వైద్య శిబిరం

నల్లబెల్లి, సెప్టెంబర్ 24: రాంపూర్‌లోని యశోద సేవా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, నర్సంపేట మెడికల్ కళాశాల సంయుక్తంగా మంగళవారం మెగా వైద్య శిబిరం నిర్వహించాయి. క్యాంపును డిప్యూడీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, స్త్రీల వైద్య నిపుణులు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మండలంలోని మేడెపల్లి, రాంపూర్, గొల్లపల్లి, ఆసరవెల్లి, కొండాపూర్, మూడుచెక్కలపల్లె, లైన్ తండా, ఎర్రచెరువుతండా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎండీడీవో నర్సింహమూర్తి, వైద్యాధికారి ఆచార్య, క్యాంపు ఇన్‌చార్జి డాక్టర్ సుజాత, నవీన్ పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

సంగెం, సెప్టెంబర్ 24: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై ఎల్.నరేశ్ సూచించారు. కాపులకనపర్తిలో సోమవారం రాత్రి సంగెం పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలతో అలరించారు. గంజాయి, సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని విద్యార్థులకు సూచించారు.

దుగ్గొండి సీఐ బాధ్యతల స్వీకరణ

దుగ్గొండి, సెప్టెంబర్ 24: బదిలీపై వచ్చిన దుగ్గొండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సాయి రమణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి

రాయపర్తి, సెప్టెంబర్ 24: హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్కను మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న పలు సమస్యలపై ఆమెకు వినతిపత్రం అందజేశారు.

కొనసాగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

హాజరైన డీఆర్డీవో కౌసల్యాదేవి

మొక్కకు నీళ్లు పోస్తున్న డీఆర్డీవో కౌసల్యాదేవి

పర్వతగిరి, సెప్టెంబర్ 24: మండల పరిషత్ కార్యాలయంలో 16వ విడత మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీవో మాలోత్ శంకర్‌నాయక్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్య అతిథులుగా డీఆర్డీవో కౌసల్యాదేవి, జిల్లా విజిలెన్స్ అధికారి(డీవీవో) పద్మనాభరెడ్డి హాజరయ్యారు. మండలంలోని 33 గ్రామాల్లో 2023 ఏప్రిల్ ఒకటి నుంచి 2024 మార్చి 31 వరకు చేసిన పనులపై ప్రజావేదికలో చర్చించారు. గ్రామాల వారీగా ఒక ఎస్సార్పీ, 12 మంది బీఆర్పీలు, మరో 20 మంది సామాజిక కార్యకర్తలు పది రోజులపాటు ఆడిట్ నిర్వహించిన విషయం తెలిసిందే. కాల్వల పునరుద్ధరణ, రోడ్ల కిరువైపులా నాటిన మొక్కలు ఎండిపోవడం, వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటడం, ఆయిల్‌పాం తోటలు, పండ్ల తోటలు, ఫీల్డ్, ఫీడర్ ఛానల్స్, ఫార్మేషన్ రోడ్లు, డీసిల్టింగ్ తదితర పనుల్లో సిబ్బంది అలసత్వం వహించినట్లు అధికారులు నిర్ధారించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా తొలుత మండల పరిషత్ కార్యాలయం ఎదుట అధికారులతో కలిసి డీఆర్డీవో, డీవీవో వివిధ రకాల మొక్కలు నాటి నీళ్లు పోశారు. తర్వాత అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్పీ చెన్నకేశవులు, ఏపీవో సుశీల్‌కుమార్, ఈసీ రాజు, బీఆర్పీలు, టీఏలు, ఎఫ్ఏలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

భారీగా నకిలీ ఎలక్ట్రికల్ సామగ్రి పట్టివేత

- ఒకరిపై కేసు నమోదు
- టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్

పోలీసులు స్వాధీనం చేసుకున్న వైర్లు, సామగ్రి

ఖిలావరంగల్, సెప్టెంబర్ 24: బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ ఎలక్ట్రికల్ వైర్లు, స్విచ్‌లు విక్రయిస్తున్న ఒకరిని మంగళవారం వరంగల్ టాస్క్‌ఫోర్స్, మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. శివనగర్‌లోని శ్రీపార్వతి ఎలక్ట్రికల్స్ షాపులో బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ వైర్లు, స్విచ్‌లు విక్రయిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు, ఎస్సై భానుప్రకాశ్, మిల్స్‌కాలనీ పోలీసులు సంయుక్తంగా షాపులో తనిఖీ నిర్వహించారు. రూ. 28,67,762 విలువైన ఎలక్ట్రికల్ వైర్లు, సామగ్రిని గుర్తించి సీజ్ చేశారు. అలాగే, షాపు నిర్వాహకుడు చౌదరి ధనరావు(40)ను అదుపులోకి తీసుకొని మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు.

ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

వంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

రాయపర్తి, సెప్టెంబర్ 24: పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మండలంలోని 83 మంది లబ్ధిదారులకు రూ. 8,309,628 విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం రైతువేదిక భవనం ఎదుట స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించి మండల ప్రజలు, అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, ఎంపీవో కూచన ప్రకాశ్, ఏవో గుమ్మడి వీరభద్రం, గిర్దావర్ కొయ్యాడ చంద్రమోహన్, తోట సంధ్యారాణి, జూనియర్ అసిస్టెంట్ మురళీనాయక్, కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్ పాల్గొన్నారు. తర్వాత ఎమ్మెల్యే మండలకేంద్రంలోని మంచినీళ్ల చెరువును పరిశీలించారు. చెరువు కలుషితంపై ఇరిగేషన్ శాఖ ఈఈ రమేశ్‌బాబుతో ఫోన్‌లో మాట్లాడారు. అక్కడి నుంచి తిర్మలాయపల్లిలోని కేజీబీవీని సందర్శించారు. తరగతి గదులు, వంటశాల, భోజనం తయారీ విధానం, నాణ్యతా ప్రమాణాలు, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మాచర్ల ప్రభాకర్, ఎం వెంకటేశ్వర్లు, ఎన్ అశోక్‌కుమార్, మచ్చ రమేశ్, సుదర్శన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వనజారాణి, ఉస్మాన్, కోటేశ్వర్ పాల్గొన్నారు.

ఎంజీఎంలో 'సేవా సే సీఖేన్ 2024' ప్రారంభం

ఎంపికైన విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ మురళి

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్ 24: ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా వైద్య సేవలు అందిస్తున్న ఎంజీఎం హాస్పిటల్‌లో సేవా సే సీఖేన్ 2024 (అనుభవాత్మక అభ్యాస కార్యక్రమం-2024) కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని యువజన వ్యవహారాల విభాగం మేరా యువభారత్ సంస్థ మంగళవారం ప్రారంభించింది. మైభారత్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 12 అభ్యర్థులలో చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీకి చెందిన ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసినట్లు మేరా యువ భారత్ జిల్లా అధికారి చింతల అన్వేశ్ తెలిపారు. ఈ విద్యార్థులు ఎంజీఎం సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఎంజీఎంహెచ్ఎలో వైద్య సేవలు పొందడానికి వచ్చిన రోగులకు హాస్పిటల్ సేవలపై అవగాహన కల్పించడం, వారిలో సమాజ సేవా స్ఫూర్తిని పెంచడం, రక్తదానం, నేత్ర, అవయవదానం వంటి అంశాలపై ప్రయోగాత్మక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రానున్న రెండు నెలల కాలంలో వారికి 120 పని గంటల సమయాన్ని కేటాయించి ప్రమోగాత్మక అభ్యాసాన్ని అందించనున్నట్లు జిల్లా అధికారి తెలిపారు.

అవకాశాలను వినియోగించుకోవాలి : ఎంఈవో

నెక్కొండ, సెప్టెంబర్ 24: దాతల సహకారంతో అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని ఎంఈవో రత్నమాల విద్యార్థులకు సూచించారు. మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో కమల సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 153 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులకు ఐడెంటీ కార్డులను పంపిణీ చేశారు. సంస్థ కార్యదర్శి నిర్మల, ఎంఎన్‌వో రవికుమార్, హెచ్ఎం రంగారావు, టీచర్లు ఇమ్మానియేల్, లక్ష్మణ్, ఇక్బత్‌ఖాన్, వినయ్, శ్రీదేవి, పూర్ణిమ, వెంకటలక్ష్మి, నర్సయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

తహసీల్దార్ ఇక్బాల్‌తో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పునరావాస కేంద్రానికి తరలింపు

గిర్మాజీపేట, సెప్టెంబర్ 24: వరంగల్ నగరంలో సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా హంటర్‌రోడ్‌లోని లోతట్టు ప్రాంతాలైన బృందావన్, సాయినగర్, సంతోషిమాత, ఎన్టీఆర్‌నగర్‌కాలనీ జలమయమయ్యాయి. ఇండ్లలోకి వరదనీరు చేరడంతో అధికారులు బాధితులను మార్వాడీ మందిరానికి తరలించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి పునరావాస కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలపై ఆరా తీశారు. తహసీల్దార్ ఇక్బాల్‌కు పలు సూచనలు చేశారు. బాధితులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో జవాన్లు, డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ల సంపత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కిట్లను పరిశీలిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

దుగ్గొండి పోలీస్‌స్టేషన్ తనిఖీ

దుగ్గొండి, సెప్టెంబర్ 24: పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించిన కిట్లను సిబ్బందికి అందజేశారు. అనంతరం స్టేషన్‌లో ఉన్న ప్రతి రికార్డును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. క్రైమ్ రికార్డ్స్, జనరల్ డైరీ, కోర్టు కేసులు, రౌడీషటర్లు, పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి సూచనలు చేశారు. స్టేషన్ ఆవరణలో ఎస్సై గదిని మార్చి, గదులకు రంగులు వేసి, రికార్డులను శుభ్రంగా ఉంచినందుకు సిబ్బందిని ఆయన అభినందించారు. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

యార్డులో మక్కలను ఆరబోస్తున్న రైతులు

తగ్గుతున్న మక్కల ధర

కాశీబుగ్గ, సెప్టెంబర్ 24: ఆరుగాలం కష్టపడి పండిన మక్కలకు ధర తగ్గుతుండడంతో రైతులు దిగాలు పడుతున్నారు. వ్యాపారులు కొర్రీలు పెట్టి ధర తగ్గిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 2090 ఉండగా, మద్దతుకు మించి మక్కలను కొనుగోలు చేశారు. ఈ నెలలో అత్యధికంగా క్వింటాల్‌కు రూ.3017 ధరతో వ్యాపారులు కొనుగోలు చేశారు. ఇంతలోనే ఒక్కసారిగా పెద్ద మొత్తంలో ధర తగ్గుముఖం పట్టడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం గరిష్టంగా క్వింటాల్‌కు రూ. 2451, మధ్య రకం రూ. 2350, కనిష్టంగా రూ. 2121 ధర పలికింది.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

ఆదర్శ కళాశాలను పరిశీలిస్తున్న డీఐఈవో

గీసుగొండ, సెప్టెంబర్ 24: విద్యార్థులకు అంతర్గాత పరీక్షలు నిర్వహించాలని డీఐఈవో శ్రీధర్‌సుమన్ సూచించారు. కోనాయిమాకులలోని జూనియర్ కళాశాల, ఆదర్శ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. అడ్మిషన్లలో విద్యార్థుల ఫొటోలు, సంతకాలు తదితర వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలన్నారు. మారుతున్న సమీకరణాలకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని కోరారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. డిజిటల్ తరగతులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

'అమరుల ఆశయాలను కొనసాగిద్దాం'

ఖిలావరంగల్, సెప్టెంబర్ 24: శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాట నాయకురాలు పైలా చంద్రక్క, ముక్తార్‌పాషా ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. ఖిలావరంగల్‌లోని అమరవీరుల స్తూపం వద్దం చంద్రక్క, ముక్తార్‌పాషా నాలుగో సంస్మరణ సభను రాచర్ల బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు.


నరేందర్‌తో నాయీబ్రాహ్మణ పరపతి సంఘం సభ్యులు

నన్నపునేనిని కలిసిన నాయీబ్రాహ్మణులు

గిర్మాజీపేట, సెప్టెంబర్ 24: వరంగల్ నాయీబ్రాహ్మణ కాకతీయ పరపతి సంఘం నూతన అధ్యక్షుడిగా నియామకమైన సింగారపు రమేశ్ సభ్యులతో కలిసి మంగళవారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను కలిశారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి పాటుపడాలని నరేందర్ నూతన అధ్యక్షుడు రమేశ్‌కు సూచించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఖానాపురం, సెప్టెంబర్ 24: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని మంగళవారిపేట పల్లె దవాఖాన వైద్యురాలు సునీతాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి అన్నారు. మంగళవారిపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు సామూహిక అన్నప్రాసన చేశారు. అనంతరం ఆకుకూరలు, కూరగాయాలు, తాజా పండ్లను ప్రదర్శించారు. అంగన్‌వాడీ టీచర్లు రాణి, మంజుల, శాంత, ఐలమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.
NTW-326335

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

CHANGE OF NAME

★I, **Velpula Chandu Sai** S/o **Velpula Veera Swamy** R/o 7-1-360/48, Padmakshi Colony, Hanamkonda, Warangal, Hanumakonda - 506001, T.G. Declare that I changed my name from **VELPULA CHANDU SAI** to **VELPULA PREM CHANDU.**
NTW-000

CHANGE OF NAME

★I, **MOHAMMED KHAYYUM,** S/o. **MOHAMMED SHAIK AHMEED,** R/o. H.No.11-23-768, L.B. Nagar, Kamini Beedi Function Hall, Warangal - 506002, Telangana, India have changed my father name from **AHMAD** to **MOHAMMED SHAIK AHMEED** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, **MOHAMMED KHAJA KHAMRODDIN** S/o **MOHAMMED AHMED MOHIUDDIN,** R/o H.No. 9-3-40, Charbowli, Girmajipet, Warangal City & District -506002, T.S., India have changed my name to **MOHAMMED KHAJA KHAMRUDDIN** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

★I, **BILAL MOHIUDDIN** S/o **MOHAMMAD SULTAN MOHIUDDIN** R/o H.No.13-3-16, Phatak Street, Matwada, Warangal - 506002, T.S., India have changed my name to **MOHAMMED BILAL MOHIUDDIN** and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565